# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 25 | జనవరి, 2026 | పేజీలు :08


## ప్రతీ పేదవాడికీ మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

# 50 శాతం రాయి తీపై
# వ్యవసాయ పనిముట్ల పంపిణీ



రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం2025–26 కింద 50 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం లోని భారత్ ఫంక్షన్ హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె.బాపు రావు, ఉద్యాన అధికారి సునీల్ తో కలిసి లబ్ధిదారులైన రైతులకు 66 లక్షల విలువ గల వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులపై శ్రమ భారం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే రాయితీలతో ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఏడీఏ ఎన్. రమేష్, మహాదేవపూర్ డివిజన్ ఏడీఏ శ్రీపాల్, జిల్లా లోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, రైతులు, యంత్ర పరికరాల సరఫరాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలి
మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/వేలేరు** : పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని, కష్టపడి చదివి మంచి మార్కులు సాధించే బాధ్యత మీదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థులకు సూచించారు.వేలేరు మండలం గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాలలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి మౌలిక వసతుల కల్పనకు కోటి 28లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... విద్యార్థినిలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే ఏమాత్రం తక్కువ కాదని, ఏ రంగంలో చుసిన అగ్ర భాగం ఆడపిల్లలదే ఉందని తెలిపారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అనడానికి ఉదాహరణ మన కలెక్టర్ స్నేహ శబరీష్ అని అన్నారు. అతిచిన్న వయసులో ఐఏఎస్ సాధించి మన జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఆకాశమే హద్దుగా ఎదగాలని సూచించారు. బాలికలకు భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో దేశంలోనే అత్యధిక గురుకుల పాఠశాలలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ రాష్ట్రంలో నేను విద్యా శాఖ మంత్రిగా అత్యధిక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 1700గురుకుల పాఠశాలలు ఉన్నాయని అందులో సుమారు 10లక్షల విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 10లక్షల మంది విద్యార్థులలో 6లక్షల మంది బాలికలే ఉన్నారని పేర్కొన్నారు. బాల్య వివాహలను అరికట్టాలనే ఉద్దేశ్యంతోనే కస్తూరిభా గాంధీ, గురుకుల పాఠశాలలను 10వ తరగతి నుండి ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. బాలికలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని రకాల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో నియోజకవర్గ పరిధిలోని 7కస్తూరిభా గాంధీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 9కోట్ల 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్క గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాలలోనే ఈ రెండు ఏళ్లలోనే 3కోట్ల 25లక్షలతో అకాడమీక్ బ్లాక్ నిర్మాణం, కోటి 60లక్షలతో అదనపు గదుల నిర్మాణం చేసుకున్నామని ఇప్పుడు మరో కోటి 28లక్షలతో మౌలిక వసతుల కల్పనకు మంజూరు చేసినట్లు మొత్తం సుమారు 6కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న అకాడమీక్ బ్లాక్ నిర్మాణం జూన్ నాటికీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో గ్రౌండ్ ల్యాండ్ లేవలింగ్, క్రీడా ప్రాంగణాల నిర్మాణం, గ్రీనరి ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాలకు ప్రత్యేకంగా 25కెవి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారూలతో మాట్లాడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలు ఒకే చోట ఉండే ఒక్కో పాఠశాలను 200కోట్లతో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మన నియోజకవర్గానికి మంజూరు అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి మొన్ననే శంకుస్థాపన చేసుకున్నామని ఈ పాఠశాలను కూడా బాలికలకే కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య, ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు. ఈ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాలో వేలేరు మండలం బాలబాలికల లింగ నిష్పత్తిలో అతి తక్కువ స్థానంలో ఉందన్నారు.

జిల్లాలో వెయ్యి మంది బాలురకు 932 మంది బాలికలు ఉండగా వేలేరు మండలంలో 832 బాలికలు మాత్రమే ఉన్నారని అన్నారు. లోక్యా తండా, శాలపల్లిలలో బాలికల నిష్పత్తి 720తో ఇంకా తక్కువగా ఉందన్నారు. బాలికల నిష్పత్తి ఎందుకు ఇక్కడ తక్కువగా ఉండడానికి కారణాలు విశ్లేషించినట్లు తెలిపారు. బాలికల నిష్పత్తి పెరగడానికి చర్యలు చేపట్టామని, సర్పంచులు కూడా బాలికల నిష్పత్తి పెరగడానికి తోడ్పాటు అందించాలన్నారు. బాలికలు తమ సొంత కాళ్లపై నిలదొక్కుకొని తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తే ఏ అమ్మాయి కూడా ఏ తల్లిదండ్రులకు భారం కాదన్నారు. బాలిక విద్య గురించి ప్రభుత్వం ఎక్కువ ఆశిస్తుందని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఇతర రంగాల్లో రాణించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాలిక విద్య కోసం ఎన్ని వసతులు కావాలో అన్ని కల్పిస్తుందన్నారు. సమావేశం అనంతరం విద్యార్థినిలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో, ఇతర అధికారులు భోజనం చేశారు. విద్యార్థినిలకు వండిన భోజనాలను పరిశీలించారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్, తదితర ఎగ్జిబిట్లను ఎమ్మెల్యే కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వివిధ పోటీలో మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో గిరి రాజ్ గౌడ్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సృజన, తహసీల్దార్ కొమి , ఎంపిడివో లక్ష్మి ప్రసన్న, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఇతర సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ విద్యాలయంలో వెజిటెబుల్స్ డే



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కేంద్రం లోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీరామకృష్ణ విద్యాలయంలో వెజిటెబుల్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిన్నారుల కేరింతలు,రైతు వేషధారణలో విద్యార్థుల సందడితో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.రైతుల వేషధారణలలో విద్యార్థులు స్వయంగా కూరగాయలు విక్రయిస్తు సందడి చేయగా కూరగాయల ప్రాముఖ్యత చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ నిమ్మరాంరెడ్డిలు మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, శారద, స్వప్న, మయూరి, స్పందన, శైలజ, నిఖిత, సౌజన్య, జరీనా, నాగరాణి, మాధురి, గీత తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితేనే ఉన్నత స్థాయికి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆలీంపూర్ సర్పంచ్ పొకాల నాగలక్ష్మి అన్నారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రూప్ వన్‌లో ఏటీవోగా ఉద్యోగం సాధించిన ముస్కాల సుగంధిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆమె ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. చదువు పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. గ్రామంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి చేయూత



ప్రజాపక్షం/మహాదేవపూర్;దాతలు విద్యాభివృద్ధికి చేయూతనందించడం అభినందనీయమని మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి,డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మద్ది మధు అన్నారు.శనివారం మండలంలోని బొమ్మాపూర్ ఉప సర్పంచ్ వెన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో అందించిన టీషర్ట్‌లను గ్రామంలోని మండలపరిషత్,ఎస్సీ కాలనీ పాఠశాలల విద్యార్థులకు డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేందర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.అనంతరం డిటిఎఫ్ మండల అధ్యక్షుడు మద్ది మధు మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అని వారి ఉన్నతాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా దాత సురేందర్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ సారంగపాణి,రాష్ట్ర కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి,వార్డు సభ్యులు నిరంజన్,గ్రామ పెద్దలు మద్ది బాపు రెడ్డి,యువకులు దేవేందర్,పృథ్వీ,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుడి కుటుంబానికి న్యాయం



ప్రజాపక్షం/ములుగు:మల్లంపల్లి వద్ద ప్రమాదవశాత్తు మరణించిన ములుగు సివిల్ సప్లయి గోదాం హమాలీ కార్మికుడు చింత నరేష్ కుటుంబానికి సివిల్ సప్లయి సంస్థ ద్వారా న్యాయం చేయాలని సివిల్ సప్లయి హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ములుగు జిల్లా వైద్యశాలలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన నరేష్ అకాల మరణం వలన కష్టపడితేనే బతికే ఆ కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు. సంస్థ ద్వారా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ వెంటనే అందించి ఎక్స్‌గ్రేషియా పదిలక్షలు అందించాలని అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అంజద్ పాష, ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, సివిల్ సప్లయి కార్మికులు మొలుగూరి రాంబాబు, బొచ్చు నరేష్, కేతపాక సుమన్, అల్లూరి రాజు, రొంటాల రమేష్, మంద సారంగం, మాదపాక కుమార్, ఈసంపెల్లి కుమార్, మాసపాక బిక్షపతి, ఇనుముల బిక్షపతి, రఘు, గంధం కిషోర్, ఒరుగంటి క్రిష్ణ, మామిడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి అండగా ఉంటా

### చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్



ప్రజాపక్షం/నడికూడ: హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో చర్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా సర్పంచ్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్ష అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.అనంతరం సర్పంచ్ బండి రేణుకా శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అండగా ఉంటానని తెలిపారు .అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు భీముడి విజయ,తూర్పాటి ఐలయ్య, భనువారి తిరుపతమ్మ, పొడిశెట్టి బ్రహ్మం,మీనుగు దేవేందర్,శీలం కవిత,పరిషవేణి కుమారస్వామి,పరిష బోయిన స్వరూప,శీలం రాకేష్,గంగారం నాగలక్ష్మి ,బొల్లారం ప్రత్యూష లను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ,అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా ,కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## బాలికలు కంప్యూటర్ విద్యపై దృష్టి సారించాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి :మారుతున్న ఆధునిక సమాజంలో కంప్యూటర్ విద్య అనివార్యమని, బాలికలు కంప్యూటర్ విద్యపై దృష్టి సారించాలని జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సి.హెచ్.రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగేడు కె.జి.బి.వి పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు.. నేటి సమాజంలో పిల్లలను పట్టి పీడిస్తున్న సమస్య సెల్ ఫోన్ అడిక్షన్ అన్నారు. అవసరానికి మించి ఫోన్ వాడకూడదని వారు సూచించారు. ప్రతి విద్యార్థిలోను ఒక టాలెంట్ దాగివుంటుందని స్వీయ క్రమశిక్షణతో దాన్ని వెలికితీసి ముందుకు సాగాలని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. విద్యార్థినులకు ఎటువంటి సమస్య ఎదురైనా అధైర్య పడకుండా, వెనకడుగు వేయకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అండగా ఉంటామని జడ్జి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ అమలుపరుస్తున్న వివిధ చట్టాలు మరియు టోల్ ఫ్రీ నెంబర్ అయినటువంటి 15,100 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.అక్షయ, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ శైలజ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరి, ఎస్పై రవళి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట పురపాలక సంఘం ఎన్నికల సందర్భంగా ఎన్నికల సన్నాహక సమావేశాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రాబోయే పురపాలక ఎన్నికల్లో పార్టీని ఘన విజయం దిశగా నడిపేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.ఎన్నికల సన్నాహకాల్లో ఎలాంటి అలసత్వం లేకుండా, బాధ్యతతో ముందుకు సాగాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ వార్డు మెంబర్స్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కలెక్టర్‌కు మరో అవార్డు

ప్రజాపక్షం/జనగామ :జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు మరో అవార్డు దక్కింది. ఎన్నికల నిర్వాహణలో శిక్షణ, సామర్థ్యాభివృద్ధి అంశంలో చేసిన ఉత్తమ కృషి గాను జనగామ జిల్లా కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వయించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు. కలెక్టర్ దిశా నిర్దేశంతో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్నికల నిబంధనలు విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా పారదర్శకంగా నిర్వయించారు. ఈ క్రమంలో కలెక్టర్ ఈ వార్డును అందుకోనున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మదనాపురం గ్రామం బీర్యల్ తండా చెందిన ఇటీవల అనారోగ్యంతో ఉండగా ఆయనకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాలతో బిచ్చు కుటుంబానికి శనివారం సర్పంచ్ బోడ పద్మ సక్రునాయక్ లింగాల యాదవరెడ్డి పురుషోత్తం రెడ్డి సంజయ్‌కుమార్ కలిసి సీఎం రిలీఫ్ చెక్కును అందజేశారు ఈకార్యక్రమంలో వెంకన్న అశోక్ జరుపుల శ్రీనువాస్ మాలోత్ మోహన్ యాకయ్య రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బీర్యల్ తండా ప్రాథమిక పాఠశాలలో ఒక్కరోజు విద్యార్థులంతా ఉపాధ్యాయులుగా మారారు.వివరాల్లోకి వెళ్తే గూడూరు మండలం ఎంపిపి ఎస్ బీర్యల్ తండా ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈవినూత్న కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారిగా ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల పాలనను అద్భుతంగా నిర్వహించే అందర్ని ఆకట్టుకున్నారు .ముఖ్యఅతిథిగా గుండెగా ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న నాయకత్వపు లక్షణాలను వెలికి తీయాలని కోరారు. బాలికలు చదువుతోపాటు అని రంగాల్లో ఇతర సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నా రు

## సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమం ముగింపు

నడికూడ/ప్రజాపక్షం : ఇటీవల జరిగిన తెలంగాణ గ్రామ పంచాయతీల రెండవ సాధారణ ఎన్నికలు2025 లలో భాగంగా నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్ లకు గ్రామ పంచాయతీల పరిపాలనపై సమూలంగా అవగాహన కల్పించుటకు గాను హనుమకొండ జిల్లా హసన్ పర్తి లోని ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్(ఈటిసి) నందు తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన గ్రామ పంచాయితీ సర్పంచుల జనరల్ ఓరియంటేషన్ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని గ్రామాల సర్పంచులు హాజరై నూతన సర్పంచులకు ఇచ్చిన జనరల్ ఓరియంటేషన్ శిక్షణను విజయవంతముగా పూర్తి చేసుకుని సంబంధిత అధికారులు డిపిఒ రమా లక్ష్మీ కాంత్,డిఎల్ పిఒ రవిబాబు,నడికూడ మండల ఎంపీడీవో రామకృష్ణ,ఎంపీవో మార్గదర్శిలచే ధృవీకరణ పత్రం అందుకున్నారు.

## తప్పిన పెను ప్రమాదం

ప్రజాపక్షం/గోవిందరావుపేట:మండల కేంద్రంలోని పసా గ్రామ సమీపంలో 163వ జాతీయ రహదారి మీద ఉన్న గుండ్ల వాగు బ్రిడ్జి నందు శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటల సమాయన బ్రిడ్జి వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి హైదరాబాద్ నుండి మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు బ్రిడ్జి వద్ద ఒక్క సారిగా ఒక కారు మరోక కారును ఢీకోనగా అదృష్టవశాత్తు చిన్న చిన్న గాయాలతో భక్తులు బయటపడ్డారు పెను ప్రమాదం జరగకపోవడంతో కారులో ఉన్న కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అదే సమయాన మేడారం వై పుగా వెళ్తున్న మంత్రి సీతక్క ప్రమాద స్థలాన్ని గమనించి సంఘట నా స్థలం వద్ద కాన్వాయి ఆపి క్షతగాత్రులను పరామర్శించి విరిని సురక్షితంగా వారి స్వస్థలాలకు వెళ్ళే ఏర్పాటు చేయమని పోలీసులకు సూచించారు.

## అదుపుతప్పిలారీ బోల్తా

**ప్రజాపక్షం/రాయపర్తి:**అదుపుతప్పి తౌడు లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల నుండి ఏలూరుకు తౌడు లోడ్‌తో వెళ్తున్న లారీ శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ పునరుద్ధరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని బంజరుపల్లె గ్రామంలో ఎస్‌సి కాలనీలో ప్రమాదకర స్థితిలో ఉన్న సైడ్ కాలువల సమస్యకు గ్రామ సర్పంచ్ రమేష్ రాథోడ్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా డ్రైయినేజీ పూర్తిగా కూరుకుపోయి నీరు నిల్ల ఉండడంతో చుట్టు ప్రక్కల నివాసాల్లో తీవ్ర దుర్వాసనతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఒకటవ వార్డు సభ్యురాలు ఒరే మహేశ్వరి రాజు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో పరిస్థితిని సమీక్షించిన సర్పంచ్ రమేష్ రాథోడ్ వెంటనే చర్యలు చేపట్టారు. జెసిబి సహాయంతో డ్రైయినేజీ శుభ్రపరిచి పునరుద్ధరణ పనులు పూర్తి చేయడం ద్వారా ప్రజల ఇబ్బందులకు ముగింపు పలికారు. ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, పార్టీ సీనియర్ నాయకులు తీర్నల వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అనిల్, విక్రం, పొన్నాల స్వామి, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొని అభినందించారు.

## మద్యపాన వేధింపులతో గిరిజన మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల వెంకట్ నాయక్ తండాకు చెందిన గిరిజన మహిళ బానోత్ సాలమ్మ(45) కుటుంబ కలహాలు, భర్త మద్యపాన వేధింపుల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో కలకలం రేపింది. ప్రతి రోజూ మద్యం సేవిస్తూ కుటుంబ బాధ్యతలను విస్మరించిన భర్త రాజుతో జరిగిన గొడవ అనంతరం జనవరి 20 రాత్రి పురుగుల మందు తాగిన సాలమ్మను పిల్లలు వెంటనే నర్సంపేట పావని ఆసుపత్రికి అక్కడి నుండి హనుమకొండ చక్రవర్తి ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ జనవరి 23న ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి పెద్ద కుమారుడు బానోత్ సుధాకర్ ఫిర్యాదు మేరకు నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ సిపి ఆదేశాల మేరకు ఎస్‌ఐ ఎం మహేందర్ బాధిత కుటుంబం వద్దకే వెళ్ళి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి ప్రతిని అక్కడికక్కడే అందించడం ప్రశంసనీయం. ఈ సంఘటన మద్యపాన దుష్పరిణామాలను మరోసారి రుజువు చేస్తుండగా గిరిజన మహిళల రక్షణకు, కుటుంబాల్లో శాంతి నెలకొనేలా ప్రభుత్వ స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రజాపక్షంగా వ్యక్తమవుతుంది.

# బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులు

### ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులు అని ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారుజాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండలోని సెయింట్ పీటర్స్ హై స్కూల్‌లో కరస్పాండెంట్ గోపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ హాజరై బాలికలను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి బాలికలు చదువు, క్రీడలు, విజ్ఞానం, పరిపాలనతో పాటు అన్ని రంగాలలో ముందుండేలా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులని, వారి అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా పోషకాహారం తీసుకుంటూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.అలాగే సమాజంలో జరుగుతున్న మోసాలు, మాయ మాటలు, దుర్వినియోగాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,బాధ్యతగల వ్యక్తులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ధైర్యంగా ముందుకు సాగినప్పుడే బాలికలు నిజమైన శక్తిగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినులు మీ నాక్షి, జోత్స్న, వినయ తదితరులతోపాటు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలికల సాధికారత దిశగా ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలో అభివృద్ధే బిజెపి నినాదం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలో అభివృద్ధే బిజెపి నినాదం తో ప్రజల వద్దకెళ్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి రావు పద్మలు అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాపురం 5వ, 6వ వార్డులో శనివారం బిజెపి పార్టీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి భారీగా యువకులకు, మహిళలకు యువనాయకుడు అంజపెల్లి రాజు ఆధ్వర్యలో 100మందికిపైగా బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని, అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి, ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విశ్వగురువు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వాగతించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు, నియోజకవర్గ కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నాయకులు శీలం సత్యనారాయణ, కొనుముల పృధ్వీరాజ్, పంజర్ల రామ్, పొదిళ్ళ రామచందర్, బాల్నే జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజ్ డమ్ హై స్కూల్, ప్రీ స్కూల్ లో స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రీడా పతాకాన్ని నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి సారయ్య ఆవిష్కరించి, ఈ పాఠశాల నుండి జాతీయస్థాయికి ఎదిగిన క్రీడాకారుల చేతుల మీదుగా టార్చిని స్వీకరించి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈవో సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా చక్కని ఆరోగ్యం కొరకు తమకిష్టమైన క్రీడలను ఎంచుకొని అందులో నైపుణ్యతను కనబరచాలని, తద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తు చేశారన్నారు. శారీరక ఆరోగ్యం కోసం విద్యార్థులు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, బాలికల్లో పోషకాహార లోపం వలన అనేక వ్యాధులు వస్తున్నాయని, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో విద్యార్జన గావించాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ మాట్లాడుతూ తమ కన్న తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, పిఈటిలు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేడారం తల్లుల పిలుపే మార్గం

### పాదయాత్రే భక్తుల పరమార్థం



**ప్రజాపక్షం/నెక్కొండ:**ఆదివాసీ ఆరాధ్య దేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లుల పిలుపు విన్నట్లే భక్తి భావంతో వరంగల్ ఉమ్మడి జిల్లా, ప్రస్తుత మానుకోట జిల్లా తొర్రూర్ నుండి భక్తజనులు మేడారం వైపు పాదయాత్రగా సాగుతున్నారు. ఈ పాదయాత్ర బృందం నెక్కొండ మండలంలో ప్రజలకు దర్శనం ఇచ్చారు. ప్రతి ఏటా తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆచారాన్ని ఈ ఏడాది మరింత విశ్వాసంతో కొనసాగిస్తూ గురువారం 22వ తేదీ నుండి పాదయాత్ర ప్రారంభించారు. ప్రకృతి ఒడిలో, అడవుల మధ్య కొలువై ఉన్న మేడారం ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి పొందింది. భక్తుల కోరికలు తీర్చే తల్లులుగా సమ్మక్క సారలమ్మలపై అపారమైన విశ్వాసం ఉంది. ఆ విశ్వాసమే భక్తులకు కిలోమీటర్ల దూరం పాదయాత్రగా నడిపిస్తోంది. ఈ పాదయాత్రలో స్త్రీలు, పురుషులు కలిపి సుమారు 300 మంది భక్తులు గ్రూపులుగా పాల్గొంటున్నారు. ఒక్కో గ్రూపులో సుమారు 45 మంది భక్తులు ఉండగా, సోమవారం 26వ తేదీన మేడారం చేరుకునేలా పాదయాత్ర సాగుతున్నట్లు సమన్వయం వహిస్తున్న కూరపాటి కామరాజు తెలిపారు. పూర్వీకుల కాలం నుండి తమ కుటుంబాల్లో కొనసాగుతున్న సాంప్రదాయంగా ప్రతి జాతర సమయంలో పాదయాత్రగా వెళ్ళి తల్లుల దర్శనం చేసుకోవడం అపూర్వ ఆనందాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, యువకులు, యువత అందరూ సమానంగా నినాదాలు చేస్తూ భజనలు పాడుతూ తల్లుల నామస్మరణతో అడుగులు వేస్తున్నారు. పాదయాత్రలో హస్తం వెంకన్న, తిరుపతి శ్రీనివాస్, కిన్నెర మోహన్, హస్తం వెంకటమ్మ, తిరుపతి శైలజ, లక్ష్మి, సారమ్మ, ధనమ్మ, సుక్కమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు. కష్టసుఖాలను లెక్క చేయకుండా భక్తి ఒక్కటే ఆయుధంగా సాగుతున్న ఈ పాదయాత్ర మేడారం తల్లుల మహిమకు నిదర్శనంగా నిలుస్తుంది. శ్వాసయే బలంగా సాంప్రదాయమే మార్గంగా భక్తులపైన కొనసాగుతోంది.

## జాతీయ బాలికా దినోత్సవం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ పాఠశాల లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల బాలికలకు అవగాహన కార్యక్రమం పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ప్రతీరోజు అనునిత్యం ఏదో ఒక మూల ఆడపిల్లల పైన లైంగిక దాడులు జరుగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఆడపిల్లలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎవరి మీద ఎలాంటి అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నెంబర్స్ కి సమాచారం అందించి రక్షణ పొందాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, పాఠశాల అకడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ఇంచార్జి భద్రయ్య, ఉపాధ్యాయురాలు ఫర్జనా, రమ్య, అనూప, పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో సిపిఎం పొత్తు



**ప్రజాపక్షం/జనగామ :**జనగామ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం కలిసి పోటీ చేయనున్నాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా చర్చలు జరుగుతుండగా కొలిక్కి వచ్చాయని, కలిసి పోటీ చేసేందుకు అంగీకారం కుదిరిందన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇరుపార్టీల నాయకలు చర్చించకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జనగామ మున్సిపల్‌పై జెండా ఎగరవేయాలనే ఉద్దేశ్యంతో ఇరు పార్టీల మధ్య అవగాహన కుదిరిందని, సీట్ల విషయం త్వరలోనే చెబుతామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, జనగామలో కాంగ్రెస్, సిపిఎం మధ్య ఉన్న సంబందాలతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మి నారాయణ నాయక్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కంచె రాములు, మేడ శ్రీనివాస్ సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్, అజారుద్దీన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ :**కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు మానుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గద్దల నర్సింగరావు, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బాల్నె సిద్దిలింగం, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోకల జమున హితవు పలికారు. మంత్రి సీతక్క పర్యటన కాంగ్రెస్ నాయకులు మూలంగానే అబాసుపాలైందన్నారు. శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్కను ఎంతో గౌరవించారని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకలు తాగొచ్చి గొడవ చేశారని, పైగా తప్పు బిఆర్ఎస్ నాయకులది అంటు తప్పును తమ వైపు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రోటోకాల్ అంటు పల్లాను గోబ్యాక్ అన్న కాంగ్రెస్ నాయకులు ఏ ప్రోటో కాల్‌తో కొమ్మూరి వచ్చాడో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వచ్చిన నిధులతోనే మార్కెట్ నిర్మాణం జరిగిందని, బతుకమ్మ కుంట తమ కాలంలోనే తీర్చిదిద్దామన్నారు. పట్టణంలో ఆరు కార్యక్రమాలు జరిగితే కాంగ్రెస్ నాయకులు చిల్లరగా వ్యవహరించారని, చివరకు మంత్రి ఈసరించుకున్న పరిస్థితి వచ్చిందన్నారు. గర్షణలు సృష్టించి జనగామ మున్సిపాల్టీని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ చేస్తుందని ఎట్టి పరిస్థితిలోనైనా గులాబి జెండాయే ఎగురుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ది రాజిరెడ్డి, ఎండి గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రేణుకతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలి

సర్పంచ్ మేకమల్ల వెంకటేష్



**నడికూడ/ప్రజాపక్షం :** హరిత హారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలో నాణ్యమైన మొక్కలు పెంచి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేక మల్ల వెంకటేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ లో మొక్కల పెంపకం కోసం బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని చేపట్టామని నాణ్యమైన మొక్కల కోసం సారవంతమైన మట్టిని వాడాలని గ్రామ అవసరాలకు తగ్గట్టు పండ్లు,పూలు,నీడనిచ్చే మొక్కలను పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొట్ల శ్యామల, పంచాయతీ కార్యదర్శి దొంతుల కరుణాదేవి, వార్డు సభ్యులు పసుల మంజుల, బందెల రమ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి రంజాన్, ఫీల్డ్ అసిస్టెంట్ బొట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారి దర్శనం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శనివారం ఉదయం హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాదాయ శాఖ ఉప కమీషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీతను దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్‌రావు, సుగుణ, అనంతుల శ్రీనివాస్, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్, అర్చకులు భద్రకాళి శేషు, పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

డాక్టర్ రమ్య వందన శెట్టి

**ప్రజాపక్షం/రాయపర్తి :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ రమ్య వందనశెట్టి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆడు బడి ఆవరణంలో స్థానిక సర్పంచ్ గారే బిక్షపతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య వందన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని అన్నారు. ప్రతి రోజూ భోజనంలో ఆకుకూరలు, ప్రోటీన్స్, కాల్షియం ఉండే వంటకాలను తీసుకోవాలని, ప్రతి నెల డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, అంగన్‌వాడీ టీచర్ ఐత కృష్ణవేణి, గారె కవిత, ఐత విజయరాణి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన గ్రేటర్ వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్



**ప్రజాపక్షం /వరంగల్ టౌన్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్, అహ్మదియా ముస్లిం కమ్యూనిటీ వరంగల్ జిల్లా వారి సంయుక్త ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి, 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాలని, లేదంటే వారు చనిపోయే ప్రమాదం ఉంది. యువత స్వచ్ఛంద సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండాలని రక్తదానం చేసి, ప్రాణదాతలు అవ్వాలని పిలుపునిచ్చారు. 18 60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న స్త్రీ, పురుషులు ఎవరైనా, 50 కేజీల కంటే ఎక్కువ బరువు కలిగి, ఆరోగ్యంగా ఉన్నవారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. ఈ రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో జరుగునని తెలిపారు. కావున స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్వీమ్మర్ రాజు, కొత్తకొండ అరుణ్ కుమార్,బొట్టు కమలాకర్, గజ్జెల సుమన్, అలువాల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్,ఎస్.కె ముస్తఫా, యాకుబ్ పాషా,కబీర్ పాషా, మోడం రాజశేఖర్, మండల భూపాల్, అల్లాడి సాయిరామ్ ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

# నేటి సమాజానికి టెక్నాలజీ ఒక దిక్సూచి

కేయూ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** నేటి సమాజానికి టెక్నాలజీ ఒక దిక్సూచి లాంటిదని, సమాజానికి ఒక మార్గదర్శకులుగా నేటి టెక్నాలజీ ఉపయోగ పడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. బిక్షాలు అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే తొలి మహిళా ఇంజనీరింగ్ కళాశాల మనది కావడం గర్వించదగ్గ విషయమని, దానికి తగినట్టుగా కళాశాలలో విద్యను అభ్యసించి నేడు వివిధ సాఫ్ట్‌వేర్ ఎఐ కంపెనీలలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఇతర విద్యార్థులకు దిశానిర్దేశాలు చేయాలని అన్నారు. తమ అనుభవాలను విద్యార్థులకు నేర్పించాలని నేటి సమాజం సాంకేతిక పరిజ్ఞానం మీదనే ఆధారపడి ఉందని సమాజంలో టెక్నాలజీ లేని సంస్థలు ఏవి లేవంటూ, అన్నింటిలో వివిధ టెక్నాలజీ రూపంలో నూతన పరిజ్ఞానంతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, సివిల్ ఇంజనీర్ లాంటి వాటి మీద ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఆధార పడుతున్నాయని అన్నారు. విద్యార్థులకు రానున్న రోజుల్లో నూతన అకడమిక్ బ్లాక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా హాస్టల్ వసతికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థినిలపై ఉన్నదని తల్లిదండ్రుల ఆశయాలను సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని కాకతీయ విశ్వవిద్యాలయానికి దేశంలోనే మంచి పేరు తేవాలని అన్నారు. ప్రొఫెసర్ ఇస్తారి మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజానికి ఒక అంబాసిడర్ కావాలని, నేడు ప్లేస్‌మెట్ పొంది ఉద్యోగాలు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థినిలు ఉద్యోగరీత్యా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు చేయాలి అనే దృక్పథమే కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రిన్సిపాల్ కె భిక్షాలు మాట్లాడుతూ నేడు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ బి రామచంద్రం లు వారు విద్యార్థులకు నూతన అకాడమీ బ్లాక్ ఏర్పాటుకు, హాస్టల్ వసతి విద్యార్థులకు కల్పించేందుకు కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు కళాశాల నుండి మెమెంటోలను జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇస్తారి, ఎం వేణుగోపాల్ రెడ్డి, టి. డాక్టర్ అర్చన, వైష్ణవి, అసిస్టెంట్ రిజిస్టర్.వి.ఎన్ రావు సూపరిండెంట్ బి వీరు నాయక్, బోధన బోధ నేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/హనుమకొండ :** పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణలతో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా విధిగా మాస్కులను ధరించి తమ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. హనుమకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా మేడారం జాతర విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బంది తో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అవసరాల కోసం 50 వేల మాస్కులను సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ హన్మకొండ ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కరరావు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మేడారం జాతర విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అవసరాల కోసం మాస్కులను అందచేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ అధికారులను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు అంకిత్ కుమార్ దార కవిత అడిషనల్ డిసిపిలు ప్రభాకర్, బాలస్వామి, ఎసిపిలు పి. సదయ్య, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, జానీ నర్సిహులు, సురేందర్, సిఐలు రాఘవేందర్, సీతారెడ్డి, సుజాత,వెంకన్న, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పరిమాణంలో తేడా వస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం / వేలేరు :** పెట్రోల్ బంక్‌లలోని ఇంధన పరిమాణంలో నాణ్యతలో తేడాలు (అక్రమాలు)వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా లీగల్ మెట్రాలజీ (తూనికలు,కొలతలు)అధికారి కె విశ్వేశ్వర్ అన్నారు.శనివారం వేలేరు మండలకేంద్రంలోని పెట్రోల్ బంక్‌ను,వ్యాపార వానిజ్య కేంద్రాలను పర్యవేక్షించారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధనంతో పాటు వివిధ నిత్యావసర తదితర లీగల్ మెట్రాలజీ విభాగం వినియోగదారుల హక్కులను రక్షించడానికి నాణ్యతాపరిణామాలు,కొలత పరికరాల తనిఖీ,రిజిస్ట్రేషన్ లాంటి మోసాలను అరికట్టడం వంటి బాధ్యతలను నిర్వహిస్తోంది . ప్రధానంగా కొలతల తనిఖీ,వ్యాపారాల్లో ఉపయోగించే తూనికలు,కొలత పరికరాలు,(వేయింగ్ మిషన్‌లు పెట్రోల్ బంక్‌లు,మీటర్లు)నిబంధనల ప్రకారం ఉన్నాయో లేదో తనిఖీ చేయడమేకాకుండా నిబంధనల ప్రకారం వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలోని లోపాలను గుర్తించడం వాహనంలో ఇంధనం పోయించుకునే ముందు '0' చూపిస్తున్నారోలేదో తప్పకుండా చూసుకోవాలని నాణ్యతలో తేడాలు ఉంటే ఇంధన వనరుల శాఖ అధికారులకు తెలియజేయాలని తెలియజేయాలని ఇంధనంలో ఎలాంటి తేడాలు వచ్చిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్,సిబ్బంది పాల్గొన్నారు.

## కెయులో ఇంటర్ కాలేజీ తైక్వాండో ఎంపికలు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీలో శనివారం ఇంటర్ కాలేజ్ తైక్వాండో సెలెక్షన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ప్రొఫెసర్ వెంకయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కృషితో యూనివర్సిటీకి మెడల్స్ సాధించి గౌరవం తీసుకురావాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ప్లేయర్ లకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పిస్తున్నదని, టి.ఎ, డి.ఏలను పెంచడం జరిగిందని, అలాగే ప్రతి ప్లేయర్‌కు అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా కాకతీయ యూనివర్సిటీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ సెలెక్టర్స్‌గా నలంద డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ కే. రమేష్, కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శశికాంత్, జి.సి.టి ఫిజికల్ డైరెక్టర్ నమిండ్ల రమేష్, డిస్ట్రిక్ట్ కోచ్ వెంకట్ స్వామి, కిట్స్ వరంగల్ ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, అబ్బాస్, తైక్వాండో టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు.

## హృతిక్ రెడ్డి పార్థివదేహానికి ఎంపి కావ్య నివాళులు

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్ పూర్ :** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి తోకల హృతిక్ రెడ్డి ఇటీవల జర్మనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందారు. శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మల్కాపూర్ గ్రామానికి చేరుకొని హృతిక్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్న వయసులోనే హృతిక్ రెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హృతిక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ శ్రీధర్ రావు, సర్పంచ్ లావణ్య మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మాజీ కార్పొరేటర్ మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విసిగిన ప్రజలు గులాబీ అధిపతి కేసీఆర్ వైపు చూస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో పలువురు నేతలు నర్సింగరావు నేతృత్వంలో పార్టీలో చేరిన సందర్భంగా ప్రతాప్ రెడ్డి గులాబీ కండువా కప్పి స్వాగతించిన అనంతరం ఆయన మాట్లాడారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో గులాబీ పార్టీకి చక్కటి స్పందన వస్తుండగా, ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలుస్తుండగా, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో, మాజీ మంత్రి హరీష్ రావు పర్యవేక్షణలో 20 మంది కౌన్సిలర్లను గెలిపించుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు యూరియా అందించకుండా, రైతు భరోసా ఇవ్వకుండా, గురుకులాలను గాలికి వదిలేసి, బోనస్ బోగస్ చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయంలో ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, 24 గంటల కరెంటు, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించినట్లు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. వార్డు ఇంచార్జ్ మద్ది రాజిరెడ్డి, నేతలు పాల రమేష్ గౌడ్, అహ్మద్, హన్మంతరెడ్డి, శివ కుమార్, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.



## 108 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ 108 కో ఆర్డినేటర్ రవి కుమార్ నిజాంపేటలో గల అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో గల పరికరాలు, మందు నిల్వలను పరిశీలించారు. రోడ్డు ప్రమాద సమయం లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో ప్రజలు 108 సేవలను వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈఎంటీ స్వామి, పైలెట్ సురేష్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం రోజున స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు వరంలా మారిందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిల నిర్మాణం నాణ్యత విలువలతో కాపాడుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, ఎంపీఓ నరసింహారెడ్డి, కార్యదర్శి మమత, ఉపసర్పంచ్ దేవరాజు దేశెట్టి లింగం, మద్దికుంట శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు నష్టం

వొడితల ప్రణవ్

**ప్రజాపక్షం, కమలాపూర్:** బిజెపి అనాలోచిత నిర్ణయాల వలన పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బిజెపి ప్రభుత్వం పథకాలను తీసివేయడం తప్ప కొత్త పథకాలు ప్రవేశ పెట్టలేదని, ప్రజలకు ఏం చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ దుద్దిళ్ళ శ్రీను బాబు, పిసిసి జెనరల్ సెక్రటరీ ధర్మారావు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీలు హాజరయ్యారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టా రని, అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తుందని, ప ని స్వేచ్ఛగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చేసుకునే వెసులుబాటు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, అలాంటి సౌకర్యాన్ని బిజెపి ప్రభుత్వం తీసివేస్తుందని అన్నారు. ఈ విషయమై బిజెపి నాయకులను నిలదీయాలని అన్నారు.

## రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు

రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

**ప్రజాపక్షం/గజ్వేల్:** బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలకు తెరలేపి విమర్శిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నట్లు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విమర్శించారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు సింగారంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ కెసిఆర్ అడ్డా కాగా, అభివృద్ధికి ఆదర్శంగా నిలిచినట్లు గుర్తు చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమిష్టిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు, కేటీఆర్ లను వేధింపులకు గురి చేస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు స్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించగా, పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప, నేతలు గులాం, నర్సింహరెడ్డి, నగేష్, పల్లె రాజు, రాంరెడ్డి, శివ, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/గజ్వేల్:** కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగగా, ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముంద్రాతి లక్ష్మి కొండయ్య మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు బుచ్చమ్మ, రామయ్య జ్ఞాపకార్థంగా 85 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫౌండర్ చైర్మన్ లక్ష్మి కొండయ్య ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మన్నలు పొందుతున్నట్లు గుర్తు చేశారు. పేద విద్యార్థులకు చేయూతనిచ్చే క్రమంలో ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ బెల్‌ను దూలం నర్సింలు గౌడ్ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కళ్యాణి, సర్పంచ్ లక్ష్మి కొండయ్య, ఉప సర్పంచ్ జ్యోతి నర్సింలు, వార్డు సభ్యులు ప్రవీణ్, కరుణాకర్, విలాస్, శేఖర్, రాములు, వెంకట్ కిరణ్, హనుమాన్ దాస్, శ్రీశైలం, ఉపాధ్యాయులు రహేళ్ల, కల్పన, సాధన, సాయి ప్రియ, అంగన్వాడీ టీచర్ రమ, అంజి, సుధాకర్ పాల్గొని మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.



## పశువులలో ఉచిత ఫర్టిలిటీ క్యాంప్

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** కంచనపల్లి గ్రామలో పశుసంవర్ధక శాఖ, డిల్‌డిఏ భాగస్వామ్యంలో ఉచిత ఫర్టిలిటీ క్యాంప్ అలాగే పశు వైద్య శిబిరమును జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ యస్.వెంకటయ్య సర్పంచ్ సత్యం గౌడ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు, అలాగే చూలు తనిఖీలు, లేగ దూడలలో, దుద్దేలలో నట్టల నివారణ, సాధారణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్యం అందించడం జరిగింది. అలాగే జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ, ఎదలో ఉన్న పశువులలో సెక్స్ షార్టెడ్ సెమిన్ ను కృత్రిమ గర్భధారణ చేయడం వలన మేలు జాతి ఆడ పశువులను పుట్టించడం ద్వారా రైతు ఆర్థికంగా బలపడతాడని, చలికాలంలో పశువుల యాజమాన్యం గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా మొత్తం దసలవారీగా జరుగుతుందని, ప్రతి ఒక్క పాడి రైతు ఈ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఫర్వీన్ ఫాతిమా, ఎన్ స్వప్న, ఏ.ప్రియాంక. పశు వైద్య సిబ్బంది కిషన్ బాబు, వీరారెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, కవిత, రఘుపతి, శైలజ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నగరం గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవంను జరుపుకోవడం జరిగింది, అనంతరం అంగన్వాడీ పర్యవేక్షణ మరియు సహాయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతంను చేయుట జరిగింది. ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం ఉమారాణి, ఏఎన్ఎం నిర్మలా, ఏంఎల్ హెచ్ పి సౌజన్య, ఆశ వర్కర్ స్వప్న, గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/గజ్వేల్:** మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్, గజ్వేల్ సిఐ రవికుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లకు అవసరమైన, అన్ని మౌలిక వసతులు మరియు ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని కమీషనర్ వెంకట గోపాల్ సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

## శివ్వంపేటలో ఉచిత మెడికల్ క్యాంపు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సీఎంఆర్ హాస్పటల్ కండ్లకోయ సహకారంతో మండల కేంద్రమైన శివ్వంపేటలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయగా సర్పంచ్ వెంకటేశ్వర్ చేతులమీదుగా ప్రారంభించారు. పలువురి రోగులకు ఉచితంగా పరిక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశ్, వార్డుసభ్యులు మియ్యాడి ముత్యాలు, పెద్దగొని శ్రీనివాస్‌గౌడ్, కోవూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, కోల కిషన్, రెడ్డిపల్లి అశోక్, నాయకులు లక్ష్మి నర్సయ్య, వంజరి కొండల్, బాసంపల్లి పోచాగౌడ్, తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలి

సర్పంచ్ చింతల విజయవెంకటరాంరెడ్డి




**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలని అని కొంతాన్‌పల్లి సర్పంచ్ చింతల విజయవెంకటరాంరెడ్డి అన్నారు. శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, ఆడపిల్లలను రక్షించి చదివించాల్సిన అవసరం, బాధ్యత అందరిపై ఉందన్నారు. నా వంతుగా గ్రామంలో ఎవరికి ఆడబిడ్డ పుట్టినా రూ. 5116 నగదు ఇస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంతో పాటు బారసాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బొడ్మట్‌పల్లిలో జాతీయ బాలికల దినోత్సవం

**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామ అంగన్వాడి సెంటర్‌లో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ హాజరై మాట్లాడారు. ఆడపిల్ల ఇంటికి దీపమని, సమాజానికి వెలుగని, దేశానికి చుక్కానిగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. బాలికల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి టీచర్ దీపిక మాట్లాడుతూ బాలికల సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బేటి బచావో బేటి పడావో, కిశోర వికాసం వంటి పథకాలతో పాటు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, దీపిక, హెల్పర్ గడ్డం అమల, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రజక్ పల్లిలో గ్రామసభ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వజ్జే కనకరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై గ్రామ సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భవనం, సీసీ కెమెరాలు, పారిశుద్ధ పనులు గురించి మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మండలంలోనే మొదటి స్థానానికి తీసుకుపోదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, నూతన పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండల్ జీడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిట్కుల లక్ష్మీ రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, ట్రస్ట్ చైర్మన్ చిట్కుల మహిపాల్ రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. సిఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, నూతన పాలకవర్గ సభ్యులు, నాయకులు మన్నె ధర్మేంద్ర మదిరాజ్, శ్రీకాంత్, కిట్టు, యువకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గల రిషిక్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, స్వామి తెలిపారు. వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో సంధ్య, స్వప్న, భాగ్యలక్ష్మి, లావణ్య టీచర్లు ఉన్నారు.

# ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోయిని సత్యనారాయణ (43) బతుకు దెరువు కోసం కుటుంబంతో కలిసి హైదరాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. కాగా మూడు రోజుల క్రితం కుమార్తె సీమంతం కోసం గ్రామానికి వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సత్యనారాయణ కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. గ్రామ శివారులోని చెరువు వద్ద సత్యనారాయణ చెప్పులు కనిపించగా అనుమానంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# 'ఏంజినరేగా'ను కొనసాగించాలి

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : వీజీ జీరాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం యదావిధిగా కొనసాగించాలని ధూళిమిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉపాధి కూలీలతో కలిసి నిరసన, ఆందోళన కార్యక్రమం చేపట్టింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోల సాయిలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధూళిమిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుషాల పురం రాజు, కాంగ్రెస్ పార్టీ ధూళిమిట్ట మండల శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫి, కాగ్రెస్ పార్టీ ధూళిమిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, పేదల పని హక్కులను కాలరాసేందుకు "వీబీ జీరాంజీ " పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చిందని ఆరోపించారు. వీజీ జీరాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని



కేంద్ర ప్రభుత్వం యదావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆలేటి లత లక్ష్మారెడ్డి, మన్నే కవిత రాజేందర్, గందె అరుణ ఈశ్వర్‌తో పాటుగా మాజీ సర్పంచ్ సుద్దాల రేణుక నర్సింహులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుక రాములు, ధూళిమిట్ట మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు నాచగోని రితేష్, ధూళిమిట్ట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుషాలపురం బాబు, నాచగోని మహేష్, కొంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాపక్షం / సంగారెడ్డి : నేషనల్ గర్ల్ చైల్డ్ ను పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాల బోధి పాఠశాలల నుంచి వచ్చిన బాలికలకు వారి హక్కులు ,రక్షణ, విద్య ,ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధి పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా భరోసా కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న వివిధ రకాల హింసను నివారించేందుకు సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలికలకు చట్టపరమైన రక్షణ ,మానసిక సహాయం, న్యాయ సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాగంగా బాలికల కోసం అవగాహన సదస్సు నిర్వ



హించడం జరిగింది. బాలికలు , ధైర్యంగా ముందుకు సాగాలని తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భరోసా డిసి ఆర్ బిఎస్ ఐ కావేరి ,భరోసా, కేంద్రం సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ షాపును బందు చేయాలని సొసైటీ సభ్యులు మొర

ప్రజాపక్షం / హత్నూర : హత్నూర మండంలోని బోర్పట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కల్లు దుకాణాన్ని బంధు చేపించి సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని గౌడ్ సంఘం వారు ఎక్సైజ్ అధికారులను కోరారు. శనివారం సొసైటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ వారి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఇరవై సంవత్సరాలుగా గ్రామంలో సొసైటీ సభ్యులందరు కలసి కల్లు దుఖాణాన్ని నడుపుతున్నామని తెలిపారు. ఈ సంవత్సరం సొసైటీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికైన ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్లు దుకాణాన్ని మూసి వేసే విధంగా చట్టప



రంగా అంజాగౌడ్, ఆయన కుమారులపై చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు చిన్నగౌడ్, నాగరాజుగౌడ్, అంజనేయులుగౌడ్, నరసింహ గౌడ్, సత్యగౌడ్, ఆశగౌడ్, మల్లేశంగౌడ్, రమేష్‌గౌడ్, నరిసింహాగౌడ్, నరసింహులుగౌడ్, రమేష్‌గౌడ్, బాలమణి ,లక్ష్మి, లలిత సిద్దమ్మ, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# టీజీ ఎస్సీస్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

అదనపు కలెక్టర్ పాండు

ప్రజాపక్షం / సంగారెడ్డి : గ్రూప్ 1,2,3,4 ఆర్ఆర్‌బి ,ఎస్‌బి కానిస్టేబుల్ ఎస్ఎస్‌సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్‌పాండు అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి ,సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ఈ నెల 30వతేది వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని డిగ్రి పూర్తి చేసి రూ. 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ ,బిసి, ఎస్టీ, అభ్యర్థులు ఆన్లైన్లో tsstudycircle .co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ ఆధారంగా ఎస్సీలకు 75, బిసీలకు 15,ఎస్టీలకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు. ఇందులో పిజికల్ హ్యాండ్ క్యాప్, అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు. 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తోకూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే సందర్బంగా పిల్లలకు ఆటల పోటీలు

ప్రజాపక్షం / సదాశివపేట : రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ న్యూ హైస్కూల్ లో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలోనే చదువుతో పాటు ఆటలలో కూడా బాగా రాణించాలని ప్రభుత్వం వీరి గురించి మాస్టారును కూడా నియమించిందన్నారు. సోమవారం నాడు జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకొని పిడి మాస్టర్ సబీన్ ఫాతిమా విద్యార్థులకు మ్యూజికల్ చైర్ ,స్కిప్పింగ్ ,రన్నింగ్ వాలీబాల్, వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రిపబ్లిక్ డే రోజున బహుమతులను ప్రదానం చేస్తామని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు.

# మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి రూ.10లక్షలు నిధులు

ఎంపి రఘునందన్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎంపి రఘునందన్ రావుకు సిద్దిపేట మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు నీలం యాదగిరి,భూశెట్టి భూమయ్య, నాయకం తిరుపతి, ఆకుల మల్లేశం. పాల చంద్రశేఖర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీనిచ్చి. వెంటనే 10 లక్షల రూపాయలు ప్రొసిడింగ్ అందచేసినట్లు తెలిపారు. మరో 10 లక్షలు మార్చి నెల తర్వాత మంజూరు చేస్తానని హామీనిచ్చారు. త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు బుస్సా శ్రీనివాస్,ఆకుల బాలయ్య, రాజులు,ఆకుల కిష్టయ్య ,నాయకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం

డి. ఎం. వేంకటేష్

ప్రజాపక్షం / హుస్నాబాద్: హుస్నాబాద్ నుండి మేడారం వెళ్లు భక్తులకు జాతర ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసినట్లు డిపో మేనేజర్ వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఆయన బస్సాండ్‌లో భక్తుల కోసం చలు పందిల్లు , మంచి నీటి వసతుల కల్పించినట్లు తెలిపారు. హుస్నాబాద్ డిపో నుండి 35 బస్సులు ఇతర డిపోల నుండి 15 బస్సులు మొత్తం 50 బస్సులు ఏర్పాటు చేసినట్లు హుస్నాబాద్ నుండి పెద్దల 350 రూపాయలు, పిల్లలకు 200 రూపాయాలు చార్జిలు పెట్టినట్లుతెలిపారు. బుకింగ్ కొసం ప్రత్యేక క్యాలెన్లు తో పాటు మా సిబ్బంది భక్తులకు ఎల్లవేళల అందుబాటు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, తిరుపతిగౌడు, సురేశ్, వేంకటేష్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం ,ఆరోగ్యం

గొల్లపల్లి సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం / కొండాపూర్ : కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం ,ఉత్సాహం లభిస్తాయని అన్నారు. యువత చదువుతో పాటు ఆటలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు మనలో చైతన్యాన్ని పెంచి క్రమశిక్షణను అలవర్చుతాయని తెలిపారు. గ్రామంలో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. శని,ఆదివారం రెండు రోజులు ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో యువకులు ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గవర్నర్ తేనీటి విందుకు కొండాపూర్ ఉపాధ్యాయునికి ఆహ్వానం

ప్రజాపక్షం / కొండాపూర్ : రిపబ్లిక్ డే సందర్బంగా హైదరాబాదులోని లోక్ భవన్‌లో ఈ నెల 26న గవర్నర్ తేనేటి విందుకు కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మాధవరెడ్డికి ఈ ప్రత్యేక ఆహ్వానం లభించింది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి కార్యక్రమంలో ఉపద్యాయుడు మాదవరెడ్డి పాల్గొంటారు. ప్రతిభావంతులను ఎంపిక చేయగా విద్యారంగంలో చేసిన సేవలకు, పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవకాశం దక్కిందని మాధవరెడ్డి తెలిపారు ఈ ఆహ్వానం రావడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గంగ నర్సరీని సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ,ఎమ్మెల్యేలు



**ప్రజాఫక్షం / సంగారెడ్డి :** సంగారెడ్డి పరిధిలోని రాజంపేట లో ఉన్న గంగ నర్సరీని మాజీ వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి ,ఎమ్మెల్యే చింతాప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సింలు సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో సాగుతున్న మొక్కల పెంపకం విదానాలు ,నాణ్యమైన మొక్కల ఉత్పత్తి ప్రక్రియలను వారు సమగ్రమంగా పరిశీలించారు. నర్సరీలో వివిధ రకాల పంటల మొక్కలు ,పండ్ల తోటలు, ఆలంకార మొక్కల పెంపకానికి అనుసరిస్తున్న ఆధునిక పద్దతులపై నర్సరీ చైర్మన్ ఐసి మోహన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మాట్లాడుతూ రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే మొక్కలు అందించడం ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన మొక్కలు అందుబాటులోకి వస్తాయని ,దీని వలన వ్యవసాయ ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి , ఎమ్మెల్యే చింత ప్రభాకర్,,మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మేన్, రాజనర్సులను గంగ నర్సరీ చైర్మేన్ ఐసి మోహన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.పలువురు నాయకులు నర్సరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన అంగడి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో శనివారం అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు అందజేశారు.ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కోశాధికారి కుమారస్వామి, ప్రతినిధులు దేవరాజ్, ప్రశాంత్, సోమాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీ ప్రజల దాహార్తిని తీర్చిన ఎండీ కరీం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్ వడ్డేగూడెం 12వ వార్డులో గత ఏడాది కాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీ ప్రజల దాహార్తిని ఎండీ కరీం తీర్చారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఆయన రూ.30వేల సొంత ఖర్చుతో కొత్త పైప్‌లైన్ వేయించి ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చేశారు. అలాగే జఫర్‌గడ్ చిన్నబడిలో దొంగతనానికి గురైన వాటర్ మోటార్‌ను తన ఖర్చుతో ఏర్పాటు చేయించారు. సమస్యలకు ముందుండి పరిష్కారం చూపుతున్న కరీంకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తపాలా శాఖ ద్వారా అందించబడే వివిధ రకాల పొదుపు, భీమా పథకాలను ప్రజలందరు వినియోగించుకోవాలని జనగామ ఈస్ట్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ రవి, గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య కోరారు. శనివారం మండలంలోని గూడరు గ్రామంలో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల పౌరులకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు, భీమా పథకాలు, ఐపీపీబీ బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.బ్రాంచ్ పోస్ట్ మాస్టర్



స్రవంతి, శ్రీనివాసులు, భాస్కర్, ఉప సర్పంచ్ కళ్యాణ్, వార్డు సభ్యులు, పోస్టల్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## నేతకాని సమాజ అభ్యున్నతికి మంత్రి సీతక్క అండ

### మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండలం బుట్టాయిగూడెం గ్రామంలో శనివారం సమ్మక్క, సారలమ్మ దేవాలయ ప్రాంగణంలో నేతకాని ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షులు,బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ జాడి రాంబాబు అధ్యక్షత వహించగ. ఈ సందర్భంగా నేతకాని సమాజానికి నామినేటెడ్ పదవులు లభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్‌గా నియమితులైన జనగం గంగ లక్ష్మి, మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం డైరెక్టర్‌గా ఎన్నికైన చప్పిడి వెంకటేశ్వర్లు, అలాగే ములుగు జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సునారికాని రాంబాబు, నేతకాని కుల సంఘం ఘనంగా సన్మానించింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ మరియు గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల గౌరవ మంత్రి ధనసరి సీతక్క, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. నేతకాని కులాన్ని గుర్తించి నామినేటెడ్ పదవులు కల్పించినందుకు నేతకాని కుల సంఘం ఎప్పటికీ రుణపడి



ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, నేతకాని సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనంపై ప్రత్యేక అవగాహన ఉందని, భవిష్యత్తులో కూడా మా సమాజాన్ని మరింత గుర్తించి రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడంతో పాటు మరిన్ని పదవులు, అవకాశాలు కల్పిస్తారని ఈ సమావేశంలో ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం రాష్ట్ర, జిల్లా, నాయకులు మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, ప్రధాన కార్యదర్శి సునార్కని మల్లేశ్, గ్రామ నాయకులు, నేతకాని సమాజ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కెటిపిపి లో సిఐటియు క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో శనివారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు 2026 నూతన డైరీ క్యాలెండర్ ను సిఈ ప్రకాష్ ఆవిష్కరించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జెన్కో యూనిట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య. బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల కుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సభ్యులు నారాయణ స్వామి, బీరెల్లి కృష్ణమూర్తి, రాజు, శనిగరం సురేష్, మహిళ నాయకురాలు రజని, సరిత తదితరులు పాల్గొన్నారు.



## ఇపి ఆపరేటర్లపై వేధింపులు ఆపాలి

### హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి

**ప్రజాపక్షం / నస్పూర్ :** సింగరేణి యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలతో ఈపి ఆపరేటర్లను శారీరక మానసిక వేధింపులకు గురి చేస్తోందని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి విమర్శించారు. శ్రీరాంపూర్ ఓసిపి నుండి ఆపరేటర్లను ఇందారం ఓసిపికి డిప్యూటేషన్ పై పంపి, వెంటనే ఆర్జి 2 ఏరియా ఆపరేటర్లను శ్రీరాంపూర్ రావాలని సర్కులర్ జారీ చేయడంపై ఆయన మండిపడ్డారు. శ్రీరాంపూర్ లో సిబ్బంది అవసరం ఉన్నప్పుడు ఇక్కడి వారిని ఇందారంకు ఎందుకు పంపారో యాజమాన్యం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో శ్రీరాంపూర్, ఇందారం నుండి 18 మందిని మణుగూరుకు పంపారని, పైరవీకారుల జోక్యంతో కొంతమందిని ఇక్కడే ఉంచి మిగిలిన వారిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈపి ఆపరేటర్లపై వేధింపులు ఆపాలని అన్నారు.

## ప్రతి కుటుంబానికి ఆడపిల్ల ఒక వరం

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** ఆడపిల్ల ఉన్న ప్రతి ఇల్లు సంతోషంగా ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షను తొలగించి వారి హక్కులు, విద్య, ఆరోగ్యం పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఉజ్వల కార్యక్రమం ద్వారా బాలికల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బేటీ బచావో డిజిటల్ హటావో సందేశంతో డిజిటల్ దుర్వినియోగం నుంచి బాలికలను రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోదండరాములు, అంబికా సోని, గౌసియా బేగం, ఉప్పలయ్య, శ్రీలత, కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని స్థానిక విశ్వకర్మ భవనంలో మేరు సంఘం పట్టణ అధ్యక్షులు రామగిరి శ్రవణ్‌కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తాళ్ల భానుచందర్‌కి ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభుత్వ ఉద్యోగం రావడంతో జిల్లా, పట్టణ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు సోమసత్యం, యాదగిరి, లక్ష్మి నారాయణ, మురళి, రవి, విజయ్ కుమార్, రాజు, శ్రీనివాస్, అశోక్, రమేష్, భానుచందర్, వెంకటేశ్వర్లు, నరేందర్, ఎం నరేందర్, భాస్కర్, రమేష్, శ్రీకాంత్, టి శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఉత్తమ ఆర్టీసి డ్రైవర్లను సన్మానించిన సిఐ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆర్టీసి డిపో మేనేజర్ స్వాతి ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ సత్యనారాయణ రెడ్డి పాల్గొని ముగ్గురు ప్రమాద రహిత డ్రైవర్లను సన్మానించి వారికి నగదు బహుమతులను అందజేసి ప్రశంసించారు. అనంతరం మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆకాంక్షించారు.

## జనరల్ నాలెడ్జ్‌లో బాలమిత్ర 2025 బిరుదు ప్రదానం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రానికి చెందిన పసునూరి సురేష్ రమ్య దంపతుల కుమారుడు రాజా ఏకాంబరం కరీంనగర్‌లోని కళాభారతిలో జరిగిన జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్టివెల్‌లో పాల్గొని జనరల్ నాలెడ్జ్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో సంకల్ప స్వచ్చంద సేవా సంస్థ ఆద్వర్యంలో బాలునికి రాష్ట్ర స్థాయి బాలమిత్ర 2025 బిరుదు ప్రధాన కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ వర్ధంతి సందర్భంగా శ్రీ వలుస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా బాలమిత్ర బిరుదు ప్రధానం చేసి ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగింది. అంతకు ముందు బాలుడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 అచీవర్ అవార్డు సాధించినందుకు బాలున్ని ఘనంగా సన్మానించడం జరిగింది. దీంతో స్థానికులు పలువురు బాలున్ని అభినందించారు.

## పల్లాపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అధికార ప్రతినిధి చిలువేరు లింగం అన్నారు. జనగామ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రావడంతో జరిగిన సంఘటనలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన జరుగుతున్న ప్రదేశంలో ప్రోటోకాల్ లేకుండా విచ్చేసి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.మాజీ ఎంపీటీసీ పోశయ్య, జుంలాల్ నాయక్, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, సర్పంచ్ రాజు, ధనుష్, వార్డు మెంబర్ జైపాల్, సత్తయ్య, సురేందర్, నరసింహులు, యాదగిరి, సతీష్, గ్రామశాఖ అధ్యక్షులు రాజారాం పాల్గొన్నారు.